
17-03-2025
సోమవారం
మల్కాజిగిరి
jayabherinews
JAYABHERIDAILY.COM
ప్రభాత
# జయభేరి
తెలుగు దినపత్రిక
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 02 | సంచిక : 177 | పేజీలు : 8 | వెల : 4
మోతె రఘు తిరుపతి రెడ్డి
JB జయభేరి









## ఆర్థిక మాంద్యం దిశగా ప్రపంచం

2 లో

## కోట్లు ఖర్చు పెడుతున్నా.. జాడ ఏదీ

2 లో



### జీతం తీసుకుంటూ అసెంబ్లీకి రావడంలేదు

2 లో

# ఆయన తప్పులన్నీ బయటపెడతా..

తెలంగాణ ఉద్యమానికి పురిటిగడ్డ వరంగల్ జిల్లా అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్‌లో నియోజకవర్గంలో పర్యటించారు. హైదరాబాద్‌తో సమంగా వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ఓరుగల్లు గొప్ప చైతన్యం కలిగిన ప్రాంతమని, తెలంగాణ ఉద్యమంలో ఉమ్మడి జిల్లా ప్రజలు, కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులు ఎంతో కీలకమైన పాత్ర పోషించారని గుర్తుచేశారు. వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేయడంలో భాగంగా ఔటర్ రింగ్ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఇతర అభివృద్ధి పనుల కోసం రూ. 6500 కోట్లు మంజూరు చేశామని చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం వరంగల్‌కు విమానాశ్రయం తెచ్చామని, కాజీపేట డివిజన్ ఏర్పాటుకు కృషి చేస్తానని చెప్పారు. స్టేషన్ ఘన్‌పూర్‌లో రూ.800 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.

**జయభేరి, హైదరాబాద్ :**

స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యమంత్రి శివునిపల్లి కేంద్రం నుంచి విర్చువల్‌గా ప్రారంభించారు. రూ.102.1 కోట్లతో మహిళాశక్తి పథకం ద్వారా స్వయం సహాయక సంఘాలకు మంజూరు చేసిన 7 ఆర్టీసీ బస్సులను ముఖ్యమంత్రి లబ్ధిదారులకు అందజేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన 48,717 మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు రుణాలపై వడ్డీ రాయితీగా 92 కోట్ల 74 లక్షల చెక్కును అందజేశారు. జనగామ జిల్లాలోని 1289 SHG సంఘాలకు 100.93 కోట్ల రూపాయల చెక్కును ముఖ్యమంత్రి అందజేశారు. ఈ సందర్భంగా "ప్రజాపాలన - ప్రగతి బాట సభ"లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగించారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలో రూ. 630.27 కోట్లతో ప్రారంభించిన అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి ప్రారంభించారు. రూ.200 కోట్లతో జాఫర్‌గఢ్ మండలంలోని కోనాయాచలం గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, రూ.5.5 కోట్లతో ఘన్‌పూర్‌లో డిగ్రీ కాలేజీ, రూ.45. 5 కోట్లతో 100 పడకల ఆస్పత్రి, రూ.26 కోట్లతో ఇంటిగ్రేటెడ్ డివిజనల్ లెవల్ ఆఫీస్ కాంప్లెక్స్, రూ.148.76 కోట్లతో దేవాదుల రెండో దశ, RS ఘన్‌పూర్ ప్రధాన కాలువ లైనింగ్ పనులు, 512

...మిగతాది 2 లో




## వైరం ఎప్పటికీ కోరదు..

ప్రధాని మోదీ, ఏఐ పరిశోధకుడు లెక్స్ ఫ్రిడ్‌మెన్ మధ్య ఆసక్తికరమైన పాడ్‌కాస్ట్ ఒకటి సాగింది. కొద్దిసేపటి క్రితమే విడుదలైన ఈ పాడ్‌కాస్ట్‌లో మోదీ తన జీవితంలోని పలు ఆసక్తికర విషయాలను, చిన్ననాటి అంశాలను పంచుకున్నారు. అలాగే భారత్ శాంతి అన్వేషణ, పాకిస్తాన్‌తో సంబంధాలతో సహా అనేక అంశాల గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి మాట్లాడుతూ.. భారత దేశం శాంతి గురించి మాట్లాడినప్పుడల్లా ప్రపంచం దాని మాట వింటుందని. ఎందుకంటే ఇది గౌతమ బుద్ధుడు, మహాత్మా గాంధీ పుట్టిన భూమి. ప్రకృతితో లేదా ప్రపంచ దేశాలతో భారతదేశం ఎప్పుడూ ఎలాంటి వైరాన్ని కోరుకోదని ప్రధాని మోదీ అన్నారు. 'మనం శాంతి గురించి మాట్లాడినప్పుడల్లా ప్రపంచం భారత్ మాట వింటుంది. ఎందుకంటే ఇది గౌతమ్ బుద్ధా, మహాత్మా గాంధీ పుట్టిన భూమి. మనది సామరస్యాన్ని సమర్థించే దేశం. ప్రకృతితో లేదా దేశాల మధ్య కలహాలు కోరుకోం. మనం శాంతిని నెలకొల్పేవారిగా వ్యవహరించగలిగిన చోట, ఆ బాధ్యత ను సంతోషంగా స్వీకరించాం' అని ప్రధానమంత్రి అన్నారు. తన బలం మోదీ కాదు, దేశంలోని 1.4 బిలియన్ ప్రజలు. తాను ప్రపంచ నాయకులతో కరచాలనం చేసినప్పుడల్లా, కరచాలనం చేసేది మోదీ కాదు, భారతదేశ ప్రజలే. తను ఎక్కడికి వెళ్ళినా, వేల సంవత్సరాల అనాదిగా సంస్కృతి, వారసత్వాన్ని తనతో తీసుకువెళతానని ప్రధాని మోదీ అన్నారు. వేల సంవత్సరాల వేద సంప్రదాయం, స్వామి వివేకానంద బోధనలను తనతో ప్రతీ చోటకు తీసుకెళ్తానని ప్రధాని మోదీ అన్నారు.

# ఆయన రాష్ట్రానికి పట్టిన పీడ..



**జయభేరి, హైదరాబాద్ :**

తెలంగాణ అసెంబ్లీ వేదికగా రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ డేటాను నమ్ముకుంటే, సీఎం రేవంత్ మాత్రం డర్టీ ట్రిక్స్ నమ్ముకున్నారని ఆరోపించారు. ఎలాంటి తప్పు చేయకున్నా జగదీశ్ రెడ్డిని ఏకపక్షంగా సస్పెండ్ చేయడం దారుణమని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడిన భాషపై హరీశ్ రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సీఎం బూతులకు జీఎస్టీ వేస్తే రాష్ట్ర ఖజానా

...మిగతాది 2 లో


# మళ్లీ 1995 నాటి ముఖ్యమంత్రిని చూస్తారు

- ఎమ్మెల్యేలు పరుగెత్తాల్సి వస్తుంది

**జయభేరి, విజయవాడ:**

స్వచ్ఛాంధ్ర లక్ష్యసాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలని.. ఇళ్లతో పాటు మన చుట్టూ ఉన్న పరిసరాలు, స్కూళ్లు, కాలేజీలు, ప్రభుత్వ కార్యాలయాలు, బహిరంగ ప్రదేశాలు, ప్రార్థనా మందిరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. గత పాలకులు రాష్ట్రాన్ని విధ్వంసం చేశారు. రూ. 10 లక్షల కోట్ల అప్పుభారం

...మిగతాది 2 లో





### ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేస్తారా..

# లేదా గద్దె దిగుతారా..!


- సీఎం రేవంత్ రెడ్డి కి సవాల్ విసిరిన మెదక్ ఎంపీ
- గజ్వెల్ లో విశ్వవాసు నామ సంవత్సర పంచాంగ ఆవిష్కరణ

**జయభేరి, గజ్వెల్, మర్చి 16 :**

ముఖ్యమంత్రి ఇచ్చిన వాగ్దానాలు అమలు చేస్తామని అధికారంలోకి వచ్చారో వాటిని అమలు చేస్తారో లేక గద్దె దిగిపోతారా అని తెలంగాణ సమాజానికి చెప్పాలనీ మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన్ రావ్ అన్నారు.. సిద్దిపేట జిల్లా గజ్వేల్ డివిజన్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ విశ్వవసు నామ సంవత్సర పంచాంగ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 నెలల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రజల బతుకులు పెనం మీద నుండి పొయ్యిలో పడ్డట్టు అయ్యిందనీ, రేవంత్ రెడ్డి ఎన్నికల హామీలలో భాగంగా కేసీఆర్ దగ్గర నుండి లక్ష కోట్లు కక్కిస్త అని రేవంత్ రెడ్డి మాట ఎవరు నమ్మరని రాహుల్ గాంధీ తో చెప్పించారనీ అన్నారు. తప్పుడు హామీలు ఇచ్చి 15 నెలల తరువాత నేను ఏమి చేయలేని పరిస్తితి లో

...మిగతాది 2 లో

# యూట్యూబర్ హర్షసాయికి బిగ్ షాక్



**జయభేరి, హైదరాబాద్ :**

బెట్టింగ్ యాప్స్ వల్ల డబ్బులు పోగొట్టుకొని ఎందరో యువత ప్రాణాలు పోగొట్టుకుంటున్న సంగతి తెలిసిందే. దీంతో యువత జీవితాలను నాశనం చేసే ఇలాంటి బెట్టింగ్ యాప్స్ ని నిబంధనలకు విరుద్ధంగా ప్రమోట్ చేస్తున్న ఇన్‌ఫ్లుయెన్సర్స్ పై పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే పలువురు యూట్యూబర్‌లపై పోలీసులు కేసులు నమోదు చేశారు. తాజాగా ప్రముఖ యూట్యూబర్ హర్షసాయిపై కూడా కేసు

...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## ఆయన తప్పులన్నీ బయటపెడతా..

ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, పలు రహదారుల విస్తరణ, సబ్ స్టేషన్ల ఏర్పాటు వంటి అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా శివునిపల్లిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం మాట్లాడారు. ఉమ్మడి వరంగల్ అంటే తనకు ఎంతో అభిమానమని అన్నారు. ఓరుగల్లును రాణి రుద్రమదేవి, సమ్మక్క సారలమ్మ వంటి యోధులు పాలించిన గడ్డ అన్నారు. ఈ ప్రాంతం అంటే తనకు ప్రత్యేక అభిమానం అన్నారు. నిరంకుశత్వానికి వ్యతిరేకంగా వరంగల్ గడ్డ నుంచి ఎన్నో పోరాటాలు జరిగాయన్నారు. వరంగల్‌కు ఎయిర్‌పోర్టు తీసుకొస్తానని లోక్‌సభ ఎన్నికల సందర్భంగా మాటిచ్చా.. చెప్పినట్టుగానే ఎయిర్‌పోర్టును సాధించి మీ ముందు నిల్చున్నానని సీఎం అన్నారు.
కేసీఆర్ రూ.8.29 లక్షల అప్పును మా నెత్తిమీద పెట్టిపోయారు. ఆయన చేసిన అప్పులకు ఒక్క ఏడాదిలోనే ఈ ప్రభుత్వం రూ.84 వేల కోట్లు వడ్డీ, రూ.64 వేల కోట్లు అసలు చెల్లించింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి ప్రజలకు కూడా తెలియాల్సిన అవసరం ఉంది. ఎన్ని ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం. అధికారంలోకి వచ్చిన 2 రోజులకే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించాం. ఇందుకోసం ఇప్పటికే రూ.5,500 కోట్లు కేటాయించాం. ఎన్నికల కోడ్ అడ్డుపెట్టుకొని కేసీఆర్ ప్రభుత్వం రైతుబంధు ఎగ్గొట్టింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతుబంధు కింద రూ.7,200 కోట్లు ఇచ్చాం. గ్రూప్ 1,2,3 పరీక్షలను సవ్యంగా నిర్వహించి ఉద్యోగాలు ఇస్తున్నాం. అన్ని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నాం..అని సీఎం అన్నారు.
ఎమ్మెల్యేగా జీతభత్యాలు తీసుకుంటున్న వ్యక్తి తన బాధ్యతలను నెరవేర్చటం లేదు. 15 నెలలుగా జీతభత్యాలు తీసుకుంటూ అసెంబ్లీకి మాత్రం రావట్లేదు. ప్రజల సొమ్మును జీతంగా తీసుకునే వ్యక్తి ప్రజల కోసం అసెంబ్లీలో సూచనలు ఎందుకు చేయట్లేదు?
తన అనుభవాన్ని ప్రజల కోసం ఎందుకు ఉపయోగించట్లేదు? ఈ ప్రభుత్వం వచ్చాకే వరంగల్‌కు ఎయిర్‌పోర్టు, రింగురోడ్డు వచ్చాయి. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ వచ్చింది. జయశంకర్ సర్ స్వగ్రామాన్ని రెవెన్యూ గ్రామంగా చేసింది మా ప్రభుత్వమే. మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల రాష్ట్రంగా బీఆర్ఎస్ మార్చింది. బడ్జెట్ సమావేశాల్లో కేసీఆర్ చేసిన తప్పులన్నీ బయట పెడతా"అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

## మళ్లీ 95 నాటి ముఖ్యమంత్రిని చూస్తారు

ప్రజలపై మోపారు. రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నామని, ప్రజల సహకారంతో ఏపీని అభివృద్ధి పథంలో నడిపిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా తణుకులో స్వర్ణాంధ్రస్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న సీఎం మాట్లాడుతూ.. అక్టోబర్ 2 తర్వాత ఆకస్మిక తనిఖీలు చేస్తానని పేర్కొన్నారు. మళ్లీ 95 నాటి ముఖ్యమంత్రిని చూస్తారు. అక్టోబర్ 2 తర్వాత రాష్ట్రమంతటా ఆకస్మిక తనిఖీలు చేస్తాను. మీ ఊరికి వచ్చే విషయం కేవలం రెండు, మూడు గంటల ముందే తెలుస్తుంది. ఎమ్మెల్యేలు పరుగెత్తాల్సి వస్తుంది. సమైక్యాంధ్రలో పచ్చదనం, పరిశుభ్రత కార్యక్రమం దేశంలోనే మొదటిసారిగా నేను ప్రారంభించాను.. ప్రధాని మోదీ ఆదేశాల ప్రకారం.. స్వచ్ఛ భారత్ నివేదిక ఇచ్చాను. నా ఆశయం ఒకటే స్వచ్ఛమైన ఏపీ తయారుచేయాలన్నారు. స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర మా లక్ష్యం.
విశాఖ, గుంటూరులో 30 మెగావాట్ల రెండు వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లు నెల్లూరు, రాజమండ్రిలో రూ.700 కోట్లతో 22 మెగావాట్ల విద్యుత్ తయారుచేసే ప్లాంట్లు పెడుతున్నాం. రాష్ట్రంలో 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త రోడ్లపై ఉంది. అందులో 51 లక్షల చెత్త తొలగింపు పూర్తయింది. అక్టోబర్ 2 నాటికి ఎక్కడా చెత్త లేకుండా చేసేందుకు మంత్రి నారాయణ పనిచేస్తున్నారు. 2027 నాటికి 100 శాతం మురుగునీటిని శుద్ధి చేసి వ్యవసాయానికి వాడుతాం. ఒకప్పుడు మరుగుదొడ్లు ఉండేవి కాదు. మహిళల ఆత్మ గౌరవం పేరుతో కొత్తవి నిర్మించాం. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 4 లక్షల 60 వేల మరుగుదొడ్లు మంజూరు చేశాం. అందులో 72 వేల మరుగుదొడ్ల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు.

## ఆయన రాష్ట్రానికి పట్టిన పీడ..

మొత్తం సరిపోదని ఎద్దేవా చేశారు. కేసీఆర్ చావును కోరుకున్న రేవంత్, ఆ తర్వాత మాట మార్చి బీఆర్ఎస్ ను అన్నానని చెప్పడం సిగ్గుచేటన్నారు. గతంలో ప్రతిపక్ష నేతగా ఉన్న జానారెడ్డిని కేసీఆర్ ఎప్పుడూ గౌరవంగా సంబోధించేవారని గుర్తు చేశారు.
రుణమాఫీపై రేవంత్ ప్రభుత్వం అసత్యాలు ప్రచారం చేస్తోందని హరీశ్ రావు ఆరోపించారు. సంపూర్ణ రుణమాఫీ జరిగిందని నిరూపిస్తే తాను ముక్కు నేలకు రాస్తానని సవాల్ విసిరారు. రాష్ట్ర భవిష్యత్తు పట్ల కేసీఆర్ కు, బీఆర్ఎస్ పార్టీకి బాధ్యత ఉందని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని జీఎస్డీపీలో నంబర్ వన్ గా, తలసరి ఆదాయంలో అగ్రస్థానంలో నిలిపామని గుర్తు చేశారు. విద్యుత్ వినియోగంలో, వరి ధాన్యం ఉత్పత్తిలోనూ రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలిపామని చెప్పారు. ప్రతి ఇంటికి తాగునీరు అందించి దేశానికే ఆదర్శంగా నిలిచామన్నారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువులను బాగు చేసి దేశానికి ఆదర్శంగా నిలిచామన్నారు. రైతు బంధు పథకాన్ని ఐక్యరాజ్యసమితి సైతం ప్రశంసించిందని గుర్తు చేశారు.
రాష్ట్రం పట్ల ప్రస్తుత సర్కారుకు బాధ్యత లేని కారణంగానే ప్రాజెక్టులు అగ్గిపెట్టెల్లా కూలిపోతున్నాయని, పంటలు ఎండిపోతున్నాయని హరీశ్ రావు దుయ్యబట్టారు. రేవంత్ నిర్లక్ష్యం వల్ల రైతులు, చేనేత కార్మికులు, ఆటో కార్మికులు పిట్టల్లా రాలిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్ష పదవి కోసం కేటీఆర్ తో తాను పోటీ పడలేదని, తామిద్దరం ఉద్యమకారులమని, కేసీఆర్ ఆదేశాల మేరకు మంత్రి పదవికి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశామని హరీశ్ రావు స్పష్టం చేశారు. కేసీఆర్ ఆదేశాలను తు.చ తప్పకుండా పాటించే క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలమని అన్నారు. రాష్ట్రానికి పట్టిన శని లాంటి రేవంత్ రెడ్డి పీడను వదిలించడానికి తాము పోటీ పడతామని హరీశ్ రావు తేల్చి చెప్పారు.

## యూట్యూబర్ హర్షసాయికి బిగ్ షాక్

నమోదైంది. బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేస్తున్న హర్షసాయిపై సైబరాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ విషయాన్ని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. 'నేను ఎవరిపైనా వ్యతిరేకంగా పోరాటం చేయడం లేదు. బెట్టింగ్ యాప్‌లను ప్రోత్సహిస్తోన్న పబ్బం గడుపుకొంటోన్న సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్లతో మాత్రమే పోరాడుతున్నాను. వారు తమను అనుసరిస్తోన్న లక్షలాది మందిని తప్పుదారి పట్టిస్తున్నారు. అమాయకుల జీవితాలను నాశనం చేస్తున్నారు. ఇది మనకు ఆర్థికంగా ఎంతో నష్టం కలిగిస్తుంది. దేశ భవిష్యత్ ను అగమ్య గోచరం చేసతుంది. ప్రస్తుతం ప్రపంచంలోని ఎన్నో ప్రముఖ సంస్థలకు భారతీయులు నాయకత్వం వహిస్తున్నారు. అదే సమయంలో చాలా మంది యువకులు తమ జీవితాలు ఇలాంటి ఇన్ ఫ్లూయెన్సర్ల చేతిలో పెడుతున్నారు.
ఈ బెట్టింగ్ యాప్స్ వ్యక్తిగతంగానే కాకుండా సామాజిక, ఆర్థిక భద్రతకు ముప్పుగా పరిణమించాయి. ఇప్పటికే ఎంతో మంది జీవితాలను విఛ్చిన్నం చేశాయి. ఆలస్యం కాకముందే అందరూ మేల్కొండి. బెట్టింగ్ యాప్స్ తో కలిగే నష్టాన్ని గుర్తించండి - ఇది మీ వ్యక్తిగత జీవితానికి, మీ భవిష్యత్తుకు, మీ కుటుంబ శ్రేయస్సుకు, అలాగే మన సమాజ నిర్మాణనికి తోడ్పడుతుంది' అని సజ్జనార్ రాసుకొచ్చారు.

## లేదా గద్దె దిగుతారా..!

ఉన్నానని అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి చెప్తుండు అంటే తెలంగాణ సమాజం ఒకసారి ఆలోచించాలను, టీచర్లు, విజ్ఞ్యులు , మేధావులు అందరూ కలిసి కాంగ్రెస్ ప్రభుత్వానికి కనువిప్పు కలుగజేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బైరి శంకర్, టిజెయూ నాయకులు కప్పర ప్రసాద్ రావు, నేత జశ్వంత్ రెడ్డి, గజ్వేల్ మండల, పట్టణ అధ్యక్షులు పంజల అశోక్ గౌడ్, మనోహర్ యాదవ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు..

# ఆర్థిక మాంద్యం దిశగా ప్రపంచం

## 2022 తర్వాత అతిపెద్ద ఇంట్రాడే నష్టాలు రికార్డు

**అమెరికాలో అసలేం జరుగుతోంది..? డొనాల్డ్ ట్రంప్ ప్రెసిడెంట్‌గా రెండోసారి పదవి చేపట్టిన తర్వాత ప్రపంచంలో పరిస్థితులన్నీ అల్లకల్లోలంగా మారాయి. ఇప్పుడు ఏకంగా అమెరికా ఆర్థిక వ్యవస్థే అతలాకుతలం అయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి.**




ట్రంప్ దెబ్బకు ఇది వరకు ఎన్నడూ లేని విధంగా తాజాగా అమెరికన్ స్టాక్ మార్కెట్ భారీ పతనాన్ని చవిచూసింది. ప్రస్తుత పరిణామాలు చూస్తుంటే, అమెరికాలో మళ్లీ మాంద్యం రాబోతోందా అనే డౌట్లు వస్తున్నాయి. అమెరికా స్టాక్ మార్కెట్ క్రాష్ అయ్యింది. ఇటీవల ఎప్పుడూ లేనంతగా భారీ పతనాన్ని చవి చూసింది. అధిక అమ్మకాల ఒత్తిడితో అమెరికన్ మార్కెట్ టెన్షన్ పెంచింది. నాస్‌డాక్, ఎస్ అండ్ పీ దారుణంగా పడిపోగా... ఏకంగా నాలుగు ట్రిలియన్ డాలర్లు... అంటే, రూ.349 లక్షల కోట్ల మేరకు తుడిచిపెట్టుకుపోయింది. ఫ్రాన్స్, యూకే వంటి కొన్ని దేశాల జీడిపి కంటే ఇది ఎక్కువ మొత్తం. ఈ పరిణామంతో అగ్రరాజ్యంలో ఆర్థికమాంద్యం నెలకొందనే వాదనలు మళ్లీ ఊపందుకున్నాయి. అయితే, దీనింతటికీ కారణం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తోన్న వాణిజ్య విధానాలే అని అభిప్రాయం ఉంది. మెక్సికో, కెనడా, చైనాలపై భారీగా సుంకాలు విధించడం వంటి చర్యలు స్టాక్ మార్కెట్ కుప్పకూలిపోవడానికి దారి తీశాయని అంటున్నారు. భారత్ సహా వివిధ దేశాలపై ట్రంప్ టారిఫ్ యుద్ధం తర్వాత ప్రపంచంలోని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలో ట్రేడ్ వార్ మొదలవ్వగా... ఆర్థిక మాంద్యం ఏర్పడిందనే ఆందోళనలు ఇన్వెస్టర్లను భయాందోళనలకు గురి చేస్తున్నాయి. ఫలితంగా భారీగా అమ్మకాలు కొనసాగాయి. ప్రధానంగా టెక్నాలజీ సెగ్మెంట్‌కు చెందిన షేర్లను ఇన్వెస్టర్లు అమ్ముకున్నారు. 2022 తర్వాత ఈ సెగ్మెంట్‌లో అతిపెద్ద ఇంట్రాడే నష్టాలు రికార్డు ఇదే. ఈక్విటీలు మాత్రమే కాకుండా___ కార్పొరేట్ బాండ్స్, క్రిప్టోకరెన్సీ సహా ఇతర రంగాల్లో కూడా భారీ అమ్మకాల రోజంతా కొనసాగాయి.ఇక, భారత్ సహా కెనడా, మెక్సికో, చైనా వంటి అనేక దేశాలపై డొనాల్డ్ ట్రంప్ కొత్తగా టారిఫ్‌ను ప్రకటించడం మార్కెట్‌లో అనిశ్చితికి దారి తీసినట్టయింది. ఎస్ అండ్ పీ 2.7, నాస్‌డాక్ నాలుగు శాతం మేర క్షీణించింది. గత ఏడాది డిసెంబర్‌లో గరిష్ట స్థాయిలో అమెరికా షేర్ మార్కెట్ పతనం కాగా.. ఈ నాలుగు నెలల్లో దాన్ని మించిన స్థాయిలో పడిపోవడం చర్చనీయాంశమైంది. డౌ జోన్స్ ఇండస్ట్రియల్ యావరేజ్ 890 పాయింట్లు పతనమైంది 41,911.71 వద్ద దాని ట్రేడింగ్ ముగిసింది. ఎస్ అండ్ పీ 155.64 పాయింట్లను నష్టపోయి.. 5,614.56 వద్ద ముగిసింది. ఈ ఏడాదిలో ఇదే అతిపెద్ద పతనం. ఈ క్రమంలో... నాస్‌డాక్ 727.90 పాయింట్ల మేర నష్టపోయింది. 17,468.32 వద్ద ట్రేడింగ్ ముగిసింది. ఇక, ఎలాన్ మస్క్‌కు చెందిన టెస్లా షేర్లు కూడా 15 శాతానికి పైగా పడిపోయాయి. డిసెంబర్ 17 నుండి ఈ సంస్థ షేర్ వాల్యూ 50 శాతం ఆవిరయ్యింది. 2020 సెప్టెంబర్ తర్వాత అతిపెద్ద ఇంట్రాడే పతనం ఇదే. దీనితో, ఆర్థిక మాంద్యం భయంతో అమెరికా ట్రెజరీ దిగుమతులు భారీగా పడిపోయాయి. టాప్ టెక్ కంపెనీలైన మైక్రోసాఫ్ట్, ఎన్విడియా, టెస్లా, మెటా, ఆల్ఫాబెట్ తీవ్రమైన అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కోగా వాటి షేర్ల ధరలు 4% నుండి 11% మధ్య పడిపోయాయి. మైక్రోసాఫ్ట్, అమెజాన్ షేర్లు కూడా కుదేలయ్యాయి.అమెరికా మార్కెట్ల పతనం ప్రపంచవ్యాప్తంగా ప్రభావం చూపించింది. ట్రంప్ ఇటీవల ఇచ్చిన ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యల తర్వాత పెట్టుబడిదారుల విశ్వాసం తగ్గింది. దీనితో అమెరికా ప్రభుత్వ బాండ్లకు డిమాండ్ తగ్గింది. సాధారణంగా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేటు అంచనాలతో పాటు కదిలే 2 సంవత్సరాల నోట్ దిగుబడి 10.4 బేసిస్ పాయింట్లు తగ్గి 3.898 శాతానికి చేరుకుంది. ఇది మార్చి 7న ఆలస్యంగా 4.002 శాతం నుండి, సెప్టెంబర్ తర్వాత అతిపెద్ద రోజువారీ తగ్గుదలకు దారి తీసింది. బెంచ్‌మార్క్ యూఎస్ 10సంవత్సరాల నోట్ల దిగుబడి 9.3 బేసిస్ పాయింట్లు తగ్గి 4.225 శాతానికి చేరుకోగా... 30సంవత్సరాల బాండ్ దిగుబడి 6.9 బేసిస్ పాయింట్లు తగ్గి 4.548 శాతానికి చేరుకుంది. ఇక, ట్రంప్ ప్రకటించిన టారీఫ్‌లలో అనిశ్చితి ఒపెక్ + ఉత్పత్తిదారుల నుండి పెరుగుతున్న ఉత్పత్తితో పాటు పెట్టుబడిదారులను టెన్షన్ పెట్టగా... చమురు ధరలు కూడా పడిపోయాయి. అయితే, ఇరానియన్ చమురు ఎగుమతులపై ఆంక్షలు నష్టాలను పరిమితం చేశాయి. అలాగే, గత వారం చివర్లో అమెరికా ద్రవ్యోల్బణ డేటాపై ఆధారపడి... భౌగోళిక రాజకీయ అనిశ్చితి కారణంగా బంగారం ధరలు కూడా పడిపోయాయి. చివరికి, క్రిప్టోకరెన్సీ కూడా నవంబర్ తర్వాత కనిష్ట స్థాయిని తాకింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్... మాంద్యాన్ని ఎదుర్కోవడం కోసం చాలా ప్రయత్నాలు చేస్తూ వస్తోంది.
నాలుగు దశాబ్దాలలో అత్యంత తీవ్రమైన ద్రవ్యోల్బణాన్ని తగ్గించి, అమెరికా ఆర్థిక వ్యవస్థ మాంద్యంలోకి మునిగిపోకుండా కాపాడారు. అయితే, ఇటీవలి ఆర్థిక నివేదికల ప్రకారం... దేశం ఇంకా మాంద్యం ప్రమాదం నుండి బయటపడలేదని హెచ్చరించాయి. నిజానికి, 2006లో హౌసింగ్ మార్కెట్ పతనం వంటి ఆర్థిక అసమతుల్యతల నుండి... 2020లో ప్రపంచ వ్యాపారాన్ని తీవ్రంగా దెబ్బతీసిన కరోనా మహమ్మారి వంటి ఆర్థిక షాక్ వరకు మాంద్యాలు అనేక విధాలుగా మొదలౌతాయి. అయితే, ఇప్పుడు అమెరికా ఎదుర్కుంటున్న మాంద్యం ఇంతకు మించింది. అనేక వ్యాపారాలు, వినియోగదారులు ఎదుర్కొంటున్న కఠినమైన ఆర్థిక పరిస్థితుల నుండి ఈ మాంద్యం పెరుగుతున్నట్లు కనిపిస్తోంది. గతేడాది ఫెడ్ వడ్డీ రేట్లను 23 సంవత్సరాల్లో అత్యధిక స్థాయికి పెంచడం ద్వారా... ఆస్తిని కొనుగోలు చేయడానికి రుణాలు కోరుకునే వాళ్లకి, లేదంటే, క్రెడిట్ కార్డ్ రుణాన్ని ఉన్న అమెరికన్లను మరింతగా ఇబ్బందులకు గురిచేస్తోంది. ఇక, ఇటీవలి మార్కెట్ పతనం ఆర్థిక వ్యవస్థపై విశ్వాసాన్ని దెబ్బతీసింది. దీనితో కంపెనీలు ఉద్యోగాలను తగ్గించడం, కొత్త నియామకాలను నిలిపివేయడం వంటి సమస్యలు పెరిగే అవకాశం ఉంది. అదే సమయంలో వినియోగదారులు డబ్బు ఖర్చు చేయడానికి వెనుకాడే పరిస్థితి వస్తోంది. ఇదే మాంద్యాన్ని మరింత పెంచే అవకాశం ఉంది. ట్రంప్ మాత్రం దాని దిశగా ఎలాంటి కామెంట్లు చేయట్లేదు. పైగా, 2025లో ఆర్థిక మాంద్యం వస్తుందా అని ట్రంప్‌ను అడిగితే మండిపడుతున్నారు. 'ఇలాంటి విషయాలను అంచనా వేయడం అసహ్యం అనీ... ఇది పరివర్తన కాలం గనుక... యునైటెడ్ స్టేట్స్‌కు డబ్బును తిరిగి తీసుకొచ్చే క్రమంలో... కాస్త సమయం పడుతుందంటూ వ్యాఖ్యానిస్తున్నారు. అయితే, అమెరికా ఆర్థిక వ్యవస్థ పటిష్టమైన స్థితిలో ఉందని, కానీ రుణ వ్యయాలను తగ్గించుకునేందుకు అప్రమత్తంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని ఫెడరల్ రిజర్వ్ చైర్మన్ జెరోమ్ పావెల్ అన్నారు. మరోవైపు, మార్కెట్లు పతనం అవుతున్నా ఆర్థిక వ్యవస్థ మాత్రం బలంగానే ఉందని వైట్ హౌస్ అధికార వర్గాలు చెబుతున్నాయి. మాంద్యం భయాలు అవసరం లేదనీ... ట్రంప్ వేస్తున్న సుంకాల విషయంలో కూడా అస్పష్టత త్వరలో తొలగిపోతుందని అంటున్నారు. ఈ పన్ను కోతలు పెట్టుబడులను ప్రోత్సహిస్తాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.పరిస్థితుల్లో ఇన్వెస్టర్లకు ఉన్న ఒకే ఒక్క హోప్... ఫెడరల్ రిజర్వ్, వడ్డీ రేట్లపై తీసుకునే నిర్ణయం మాత్రమే. అందుకే, దాని కోసం పెట్టుబడీదారులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మరీ, రాబోయే రోజుల్లో ఏం జరుగుతుందో చూడాలి.



## రైలులో గంజాయి రవాణా

✍ జయభేరి, సికింద్రాబాద్ :

అంతరాష్ట్ర గంజాయి ముఠా గుట్టు రట్టు చేశారు రైల్వే పోలీసులు. ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి వారి నుండి 28.50లక్షల విలువైన 57కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. సికింద్రాబాద్ రైల్వ స్టేషన్ లో జీఆర్పీ, ఆర్పీఎఫ్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆకస్మిక తనిఖీలలో కోణార్క్ ఎక్స్ ప్రెస్ రైలు లో ఒరిస్సా బర్హంపుర నుండి మహారాష్ట్ర లోని దాదర్ కు కు తరలిస్తున్న ఒరిస్సా కు చెందిన సుశాంత్ కుమార్ స్వేన్, మహారాష్ట్రకు చెందిన కరణ్ ఇయప్పన్ శెట్టి పట్టుబడినట్లు జీఆర్పీ డీఎస్పీ ఎస్ ఎన్ జావేద్ తెలిపారు. ప్రధాన నిందితుడు ఒరిస్సా కు చెందిన జీవన్ పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు. చెడు వ్యసనాల కారణంగా అప్పుల పాలైన సుశాంత్, కారు డ్రైవింగ్ వలన వస్తున్న ఆదాయం సరిపోవడం లేదని అధిక సంపాదన కోసం పార్ట్ టైమ్ జాబ్ కోసం వెతుకుతున్న కరణ్ ల అవసరాలను ఆసరాగా చేసుకొని వారికి అధిక ఆదాయం సమకూరుస్తానని ఆశ చూపి బరంపురకు పిలిపించుకున్నాడు. అక్కడ గంజాయిని కొనుగోలు చేసి మహారాష్ట్రలో అమ్మడం ద్వారా ముగ్గురం సమానంగా పంచుకుందామని ఒప్పందం చేసుకున్నారు. గంజాయి బ్యాగ్ లను తమ సీట్ల కింద పెట్టుకొని పెట్టుకొని నిద్ర పోగా మధ్యలోనే జీవన్ అదృశ్యమయ్యాడు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ కి చేరుకున్న కోణార్క్ ఎక్స్ ప్రెస్ రైల్ లో వీరు తమకు పట్టుబడ్డట్లు డీఎస్పీ వివరించారు. వీరినుండి 28.50లక్షల విలువైన గంజయితో పాటు 4సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకోని రిమాండ్ కు తరలించినట్లు వెల్లడించారు.

## కోట్లు ఖర్చు పెడుతున్నా.. జాడ ఏదీ

✍ జయభేరి, మహబూబ్ నగర్, మార్చి 16:

శ్రీశైలం ఎడమ కాల్వ టన్నెల్ ప్రమాదంలో కార్మికుల జాడ తెలుసుకునేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. మృతదేహాల కోసం రెస్క్యూ ఆపరేషన్ నేటికి 21వ రోజుకు చేరుకుంది. ఏడుగురు మృతదేహాలను వెతికేందుకు నిరంతరం శ్రమిస్తున్నా ఫలితం కనిపించడం లేదు. ప్రభుత్వం రోజుకు రెస్క్యూ ఆపరేషన్ కు వినియోగించే రోబోల కోసం నాలుగు కోట్ల రూపాయలు వ్యయం చేస్తుంది. కేరళ నుంచి కడావర్ డాగ్స్ ను తెప్పించడం నుంచి రోబోలను తెప్పించి అన్వేషణ చేస్తున్నారు. మట్టి, బురద తవ్వకాలకు ఆటంకంగా మారింది. సొరంగంలో రెండు రోబోలు పనిచేస్తున్నాయి. కడావర్ డాగ్స్ గుర్తించిన డీ2, డీ1 పాయింట్లమధ్య పన్నెండు మీటర్ల దూరం ఉందని సహాయక బృందాలుతెలిపాయి. ఈ ప్రాంతంలోనే టీబీఎం మిషన్ కూలిపోయింది. పైకప్పు విరిగిపడింది. ఈ ప్రాంతంలోనే మృతదేహాలు ఉంటాయని కడావర్ డాగ్స్ గుర్తించడంతో అక్కడ తవ్వకాలు జరిపేందుకు నిరంతరం శ్రమిస్తున్నారు. టీబీఎం మిషన్ ను కట్ చేస్తున్నారు. ఆ శిధిలాలను తొలగించి బయటకు తీసుకు రావడం కూడా కష్టంగా మారడంతో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడింది దీంతో పాటు కార్మికుల మృతదేహాలున్న చోట మాత్రం ప్రమాదకరమైన పరిస్థితులున్నాయని ఉన్నతాధికారులు చెబుతున్నారు. అక్కడకు వెళ్లాలంటే రిస్క్ తో కూడుకున్న వ్యవహారమని అంటున్నారు. అందుకే ఆచితూచి అడుగులు వేస్తున్నామని, అక్కడ హోల్ స్పేస్ లో ఖాళీగా ఉన్న ప్రదేశంలోనే కార్మికుల మృతదేహాలున్నట్లు అంచనాకు వచ్చిన సహాయక బృందాలు అక్కడకు వెళ్లేందుకు రెండు రోబోలను ఉపయోగిస్తున్నాయి. షిఫ్ట్ లలో నిరంతరం పన్నెండు సహాయక బృందాలు పనిచేస్తున్నప్పటికీ ఫలితం కనిపించకపోవడంతో తదుపరి చర్యలపై చర్చలు జరుపుతున్నారు.ప్రధానంగా.. కేరళ కెడావర్ డాగ్స్ గుర్తించిన డీ1, డీ2 ప్రాంతాల్లో తవ్వకాలు విస్తృతంగా నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే.. మాన్యువల్ డిగ్గింగ్‌కు బదులుగా ఆటానమస్ హైడ్రాలిక్ పవర్డు రోబోలను వాడుతున్నారు. ఈ రోబో మోడ్రన్ టెక్నాలజీతో టన్నెల్ లోపల డిగ్గింగ్ ప్రక్రియ నిర్వహించనుంది.డిగ్గింగ్ ప్రక్రియలో ఏర్పడే మట్టిని వేగంగా బయటకు తీయడానికి సహాయపడతాయి. గంటకు 620 క్యూబిక్ మీటర్ల బురదతో కూడిన మట్టిని కన్వేయర్ బెల్ట్ ద్వారా తరలించనున్నారు అధికారులు. ఈ అటానమస్ హైడ్రాలిక్ పవర్డ్ రోబోకు అనుసంధానంగా ప్రత్యేకమైన యంత్రాలను ఉపయోగిస్తున్నారు. 30 హార్స్ పవర్ సామర్థ్యం గల లిక్విడ్ రింగ్ వాక్యూమ్ పంపు, వాక్యూమ్ ట్యాంకుతో కూడిన మెషిన్‌లను కూడా టన్నెల్ లోపలికి పంపారు. ఈ యంత్రాలు మట్టిని త్వరగా తొలగించేందుకు ఉపయోగపడతాయని అధికారులు తెలిపారు. మరోవైపు.. సహాయక చర్యలకు అడ్డుగా నిలిచిన టీబీఎం వెనక భాగాన్ని గ్యాస్ కట్టర్లు,




ప్కాస్లా కట్టర్లు, అల్ట్రా ధర్మల్ కట్టర్లో కత్తిరించి ఎప్పటికప్పుడు ఆ భాగాన్ని లోకో ట్రైన్ ద్వారా బయటకు పంపుతున్నారు.ఇక.. ఫిబ్రవరి 22న టన్నెల్‌లో ప్రమాదం జరగ్గా 8 మంది చిక్కుకుపోయారు. 16వ రోజున టన్నల్ బోరింగ్ మిషన్ ఆపరేటర్ గురు ప్రీత్ సింగ్ మృతదేహాన్ని మాత్రమే వెలికి తీశారు. పార్థివ దేహాన్ని పంజాబ్లోని వారి కుటుంబ సభ్యులకు సైతం అప్పగించారు. మిగిలిన ఏడుగురి కోసం రెస్క్యూ ఆపరేషన్ కంటిన్యూ అవుతోంది. ఏడుగురి కార్మికుల జాడ కనిపెట్టేందుకు ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో 12 రకాల సహాయక బృందాలు నిత్యం శ్రమిస్తూనే ఉన్నాయి.

# మీడియా ప్రతిష్టతను దిగజార్చితే ఉపేక్షించేది లేదు

■ టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ

**జయభేరి, కరీంనగర్ :**

అసభ్యకరమైన పదజాలం, భూతు మాటలతో మీడియా ప్రతిష్టను ఎవరైనా దిగజార్చితే తాము సహించేది లేదని, అలాంటి అసాంఘిక శక్తుల భారతం పట్టేందుకు తమ సంఘం గత రెండేళ్లుగా నడుం బిగించిందని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ హెచ్చరించారు.

ఆదివారం నాడు కరీంనగర్ పట్టణంలోని SRR IN బ్యాంకట్ హాలులో జరిగిన యూనియన్ జిల్లా విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఇటీవల కాలంలో జర్నలిస్టుల పేరుతో చలామణి అవుతున్న కొన్ని అసాంఘిక శక్తులు బ్లాక్ మెయిలింగ్ దోపిడికి పాల్పడుతుండడంతో అసలైన జర్నలిస్టులు వృత్తి ధర్మాన్ని నిర్వర్తించలేక పోతున్నారని విరాహత్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో పలు చోట్ల ఇలాంటి ముఠాలను పట్టుకొని తమ సంఘం చట్టపరమైన శిక్ష పడేలా చేసిందన్నారు. మరి కొన్ని చోట్ల బాధితులే ఆ ముఠాలకు సరైన రీతిలో శిక్ష విధించారాని ఆయన అన్నారు. చట్ట బద్దత లేని యూట్యూబ్ ఛానెల్స్, పిడిఎఫ్ పత్రికల పట్ల అప్రమత్తంగా ఉండాలని, మీడియా పేరుతో ఎవరైనా బ్లాక్ మెయిల్ చేస్తే స్థానికంగా ఉండే తమ యూనియన్ కమిటీలకు ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు. ఇంతకాలం అడ్డదారుల్లో అక్రెడిటేషన్ కార్డులు దక్కించుకున్న అలాంటి ముఠాలకు ఈసారి అవి దక్కకుండా పగడ్బందీ చర్యలు చేపట్టినట్లు ఆయన స్పష్టం చేశారు. అలాంటి ముఠాలను ప్రోత్సాహించే రాజకీయ నాయకుల వార్తలను జర్నలిస్టులు బహిష్కరించాలని విరాహత్ అలీ పిలుపు నిచ్చారు. త్వరలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో మీడియా అకాడమీ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు శిక్షణ తరగతులు నిర్వహించడానికి రంగం సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు. అలాగే జర్నలిస్టుల ప్రధాన సమస్యలైన ఆరోగ్య పథకం, ఇళ్ల స్థలాల పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నామన్నారు. ఇంకా ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాంనారాయణ, ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు నగునూరి శేఖర్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గాండ్ల శ్రీనివాస్, చంద్రశేఖర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎలగందుల రవీందర్, యూనియన్ నాయకులు విజయసింహా రావు, మహేందర్ తదితరులు హాజరయ్యారు.




### మధుకర్ రెడ్డిని పరామర్శించిన విరాహత్

ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన కరీంనగర్ జిల్లా సీనియర్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు ఈద మధుకర్ రెడ్డిని టీయూడబ్ల్యూజే అధ్యక్షులు విరాహత్ అలీ ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా మధుకర్ ఆరోగ్య స్థితి గతులను ఆయన తెలుసుకున్నారు.




## తీవ్రమైన వేసవిలో బట్టర్ మిల్క్, దుస్తులు పంపిణి

**జయభేరి, హైదరాబాద్ :**

రోడ్ల పక్కన జీవనం సాగిస్తూ అనాథలు, నిరాశ్రయులకు బట్టర్ మిల్క్, దుస్తులు, నీళ్ల ప్యాకెట్స్ అందించి వాహనదారులకు, పాదచారులకు బట్టర్ మిల్క్ పంపిణి చేసాము. తీవ్రమైన వేసవిలో బట్టర్ మిల్క్ పంపిణి చేయడం వలన వాహనదారులు, పాదచారులు, నిరాశ్రయులు స్కై ఫౌండేషన్ కు కృతజ్ఞతలు తెలియజేసారు. ఎండతీవ్రత రోజు రోజుకు ఎక్కువ అవుతుంది, ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు, ప్రభుత్వం తక్షణమే స్పందించి హైదరాబాద్ నగరంలో అని ప్రధాన కూడలిలలో, అన్ని ఆర్ టి సి బస్సు స్టాండ్లలో చల్లని మంచి నీరు అందించే సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ కార్యక్రమములో ప్రెసిడెంట్ డాక్టర్. వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ.పావని సేవసభ్యులు రాజేశ్వర్ రెడ్డి, ఆంజనేయులు మొదలగు వాళ్ళు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న ముదిరాజ్ నాయకులు



**జయభేరి, గజ్వేల్/ మార్కుక్, మర్చి 16 :**

ముదిరాజ్ సంఘం ములుగు మండల అధ్యక్షుడు జోగిని రవి కూతురు వివాహంలో పాల్గొన్న మార్కుక్ ముదిరాజ్ సంఘం నాయకులు మ్యాకల కనకయ్య, జగదేవ్పూర్ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రాగుల రాజు, లింగారెడ్డిపల్లి ఉపసర్పంచ్ బాలకృష్ణ,ధర్మారం నర్సింలు తదితరులు పాల్గొని ఆశీర్వాదం అందజేశారు.

## దేవరకొండ యూనియన్ ఆధ్వర్యంలో చిన్న సన్మానం



**జయభేరి, దేవరకొండ :**

రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి నల్గొండ మాజీ అధ్యక్షులు మన ఫోటో గ్రాఫర్ల కోసం నిరంతరం కృషి చేస్తూ మహనీయుడు మన రాపర్తి శీనన్న నాగర్ కర్నూల్ వెళ్లేదారిలో దేవరకొండ యూనియన్ ఆధ్వర్యంలో చిన్న సన్మానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో దేవరకొండ యూనియన్ అధ్యక్షులు కానుగుల ఆంజనేయులు, గౌరవాధ్యక్షులు నీలం సంజీవ కుమార్, రాష్ట్ర కార్యదర్శి సమడం జయరాములు, జిల్లా కోశాధికారి మేదరి భాస్కర్, దేవరకొండ మాజీ కోశాధికారి సందీప్, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి కల్యాణం



**జయభేరి, దేవరకొండ :**

అంగరంగ వైభవంగా శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి వార్ల కల్యాణం అంగరంగ వైభవంగా కన్నులపండువగా జరిగింది. ఈకార్యక్రమంలో కల్యాణం మీద కూర్చున్న భక్తులు దొబ్బల రామచంద్రమోహన్ రోజా,కాయితి బుచ్చి రెడ్డిసతిత,సోనాగంటి శివశ్రీలక్ష్మి,జెల్లా మారుకొండయ్యగాయత్రి, ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి, దాసరి శ్రీనివాస్ యాదవ్, కొరివి యాదగిరి,ధరణిపతి రమణా రావు,మద్రు హరగోపాల్ రావు,సోనాగంటి కృష్ణామాచారి,మద్రు ప్రభాకర్ రావు,మోర కిరణ్ బాబు,రావు వెంకటనర్సింహ రావు,తిరుమని పాపయ్య, కొరివి రాధాకృష్ణ, కలగొని యాదగిరి విజయలక్ష్మీ,ఐతమోని మల్లయ్య,కాయితి వెంకట్ రెడ్డి,వీరమల్ల శ్రీను, కొండపర్తి మధు, నర్సిరెడ్డి, గడ్డమీది రవి,గొడుగు సత్తయ్య,నున్నగోపుల శివ, బెక్కం,శ్రీను,మద్రు మీనా రావు,బృంగి వెంకటయ్య, తిరుమని చంద్రశేఖర్, గ్రామ ప్రజలు, భక్తులు,దాతలు,తదితరులు పాల్గొన్నారు.



## దమ్ముంటే కాంగ్రెస్ ఆరు గ్యారంటీలపై చర్చకు రావాలి

**జయభేరి, దేవరకొండ :**

గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ మేనిఫెస్టో లో ఇచ్చిన హామీలు అమలుచేయకుండా కాలయాపన చేస్తుందని కాంగ్రెస్ పార్టీపై బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు షేక్ ఇస్మాయిల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సర్కారుకు రైతులు అంటే గౌరవం లేదు.. మిర్చి రైతులకు మద్దతు ధర ఇవ్వాలనే సోయి లేదు.. మరొక వైపు పంటలు ఎండిపోతుంటే సర్కారుకు బాధలేదు.. అసెంబ్లీ లో రైతు సమస్యలపై చర్చ చేయకుండా. అసెంబ్లీ సమయాన్ని మొత్తం BRS పార్టీ నాయకులను తిట్టడానికే కేటాయిస్తున్నారాని , పవిత్రమైన అసెంబ్లీ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బూతులు మాట్లాడటం, జర్నలిస్టులను బెదిరించడం లాంటి హేయమైన చర్యలు మానుకోవాలని సూచించారు. దమ్ముంటే ఆరు గ్యారింటీ లపై రాష్ట్ర ప్రభుత్వం బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. రైతు భరోసా ఇవ్వరు. రుణమాఫీ చేయరు.. పంట నష్టం ఇవ్వరు...అని కాంగ్రెస్ పై విమర్శలు గుప్పించారు. చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఆరు గ్యారంటీలను అమలు చేయాలనీ అన్నారు. రాష్ట్రంలో 10 లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయాయని, అయినప్పటికీ రాష్ట్ర సర్కార్ కి ఎలాంటి బాధ లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.. ఇదేనా కాంగ్రెస్ మార్క్ రైతు సంక్షేమ రాజ్యం అంటే అని ప్రశ్నించారు. రాజకీయ నాయకుల స్ట్రేచర్ గురించి కాదు రైతుల ఫ్యూచర్ గురించి ఆలోచించండి అని సూచించారు. అసెంబ్లీలో తక్షణమే రైతు సమస్యలపై చర్చించాలని డిమాండ్ చేశారు కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకోవాలని,బిఆర్ఎస్ నాయకులను విమర్శ చేయడం మానుకోవాలని BRS నాయకులు షేక్ ఇస్మాయిల్ హితువు పలికారు.

## డీలిమిటేషన్లో చందంపేట ST గా ఏర్పాటు చేయాలి



**జయభేరి, చందంపేట :**

డీ లిమిటేషన్ లో చందంపేట, గుండ్లపల్లి, నేరడు గొమ్ము, పెద్ద అడిసర్లపల్లి ఈ నాలుగు మండలాలు కలిసి చందంపేట నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని గిరిజన మాజీ సర్పంచుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు జరుపుల లోక్యా నాయక్ డిమాండ్ చేసినారు.

## జర్నలిస్టులకు అండగా టీజేయు కప్పర ప్రసాద్ రావు

■ ఘనంగా తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా కార్యవర్గ సమావేశం

**జయభేరి, గజ్వేల్, మార్చి 16 :**



జర్నలిస్టులకు అండగా టీజేయు ఉంటుందని టిజెయు రాష్ట్ర అధ్యక్షుడు కప్పర ప్రసాద్ రావు అన్నారు. ఆదివారం సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల కేంద్రంలో ఒక ప్రైవేట్ వ్యవసాయ క్షేత్రంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సమావేశం టీజేయు సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మరాఠీ కృష్ణ మూర్తి అధ్యక్షతన నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టీజేయు రాష్ట్ర అధ్యక్షుడు కప్పర ప్రసాద్ రావు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధి జర్నలిస్టులు అని, ప్రజా సమస్యలపై నిత్యం పోరాడుతున్న జర్నలిస్టులకు అండగా తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ఉంటుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో జర్నలిస్టులను ఉద్దేశించి మాట్లాడుతూ తప్పు చేసిన జర్నలిస్టులకు శిక్ష తప్పదని అనడం స్వాగతిస్తున్నామని, అలాగే నికార్సైన జర్నలిస్టులను దూషించడం తగదని అన్నారు. జర్నలిస్టులు సమాజంలో జరిగే వివక్షత ఎత్తి చూపాలని ప్రజా సమస్యలపై నిత్యం పోరాడుతున్న జర్నలిస్టులకు తెలంగాణ జర్నలిస్టు యూనియన్ ఎప్పటికీ అండగా ఉంటుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి, సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు దేవులపల్లి ఎల్లయ్య, ఉపాధ్యక్షుడు శ్రీకాంత్, శ్రీనివాస్ రెడ్డి, గుడాల శేఖర్ గుప్త, ఎల్లం రాజు, మహేష్, శ్రీనివాస్, సాగర్, సీ హెచ్ సత్యం, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## వస్కుల సుధాకర్ ఆధ్వర్యంలో పత్రికా సమావేశం

**జయభేరి, దేవరకొండ :**



బీజేపీ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి దేవరకొండకు విచ్చేసినారు పట్టణ అధ్యక్షులు వస్కుల సుధాకర్ ఆధ్వర్యంలో పత్రికా సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కరెంటు సరఫరా సరిగ్గా లేకుండా చేలు మొత్తం ఎండిపోయి రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతుంటే జిల్లా మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఉత్తంకుమార్ రెడ్డి పట్టించుకోకుండా రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. రైతుల పక్షాన భారతీయ జనతా పార్టీ పోరాటం చేస్తుందని కేంద్ర ప్రభుత్వం దూరదృష్టితో అతివృష్టి అనావృష్టి వస్తే రైతులను ఆదుకోవడానికి ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని తీసుకువస్తే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకుండా రైతులకు ఆ పథకాన్ని దూరం నుంచి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని పేర్కొన్నారు వెంటనే జిల్లా మంత్రులు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి ఎకరాకు 30 వేల రూపాయల నష్టపరిహారాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఏం ఇచ్చింది అని ప్రశ్నించే మేధావులకు నిన్న శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన విషయాలు ఇచ్చిన గ్రాంట్లు పెండింగ్లో ఉన్న ఎన్నో సమస్యలను తీర్చారని స్వయాన ముఖ్యమంత్రి ఒప్పుకొని దేశ ప్రధానమంత్రిని పెద్దన్నగా పొగడాలని కేంద్ర మంత్రులు అందరిని కూడా ఎన్నో దఫాలుగా కలిశానని రాష్ట్రానికి రావలసినటువంటి వాటాలు తీసుకువచ్చానని ఘంటాపరంగా చెప్పిన మాటలు అందరూ గుర్తుంచుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేతావత్ లాలూ నాయక్, కర్నాటి సురేష్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చెనముని రాములు, దేవరకొండ నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ AT కృష్ణ, బిజెపి సీనియర్ నాయకులు నక్క వెంకటేష్ యాదవ్, అంకురి నరసింహ, నేతాల వెంకటేష్, గుండాల అంజయ్య, జల్ద భాస్కర్, సముద్రాల సహదేవుడు, ఇడం రవి, గంజి హరి, అర్ధం రమేష్, అప్పం అజయ్, తదితరులు పాల్గొన్నారు.

## భారీగా పెరిగిన భూముల రేట్లు

**జయభేరి, వరంగల్, మార్చి 16:**

వరంగల్ జిల్లా మామునూరులో విమానాశ్రయం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ విషయమై కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు తన అధికారిక ఉత్తర్వులు జారీ చేసినట్లు ప్రకటించారు. మామునూరు విమానాశ్రయం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, పౌర విమానయాన శాఖలు, అలాగే జీఎంఆర్ సంస్థ మధ్య ఎన్నో చర్చలు జరిగాయి.

ముందుగా శంషాబాద్ విమానాశ్రయం నుంచి 150 కిలోమీటర్ల పరిధిలో మరో విమానాశ్రయం నిర్మించకూడదని జీఎంఆర్ సంస్థతో ఒప్పందం ఉన్నప్పటికీ.. కేంద్రం, రాష్ట్రం జీఎంఆర్ సంస్థను ఒప్పించి మామునూరులో విమానాశ్రయ నిర్మాణం చేపట్టేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

ఈ నిర్ణయంతో పాటు.. మామునూరు నుంచి వర్ధన్నపేట, ఐనవోలు మండలాల వరకు.. అలాగే కాజీపేట మండలంలోని ఉర్సుగుట్ట నుంచి భట్టుపల్లి ప్రాంతం వరకు రియల్ ఎస్టేట్ కార్యకలాపాలు మరింత గణనీయంగా పెరిగాయి. ప్రభుత్వ గ్రీన్ సిగ్నల్, భూ సేకరణ ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో భూముల ధరలు అనూహ్యంగా పెరిగాయి. ముఖ్యంగా.. మామునూరు ప్రధాన రహదారికి అనుసంధానమయ్యే ప్రాంతాల్లో భూముల ధరలు గజానికి రూ.10,000 నుంచి రూ.11,000 మధ్య ఉంటే, ప్రస్తుతం ఆ ధరలు గజానికి రూ.22,000 నుంచి రూ.25,000 దాకా పెరిగాయి. వరంగల్ నుంచి ఖమ్మం వెళ్లే ప్రాంతంలో ఎకరం భూమి దాదాపు రూ.2 కోట్ల నుంచి రూ.3 కోట్ల మధ్య పలుకుతుండటం గమనార్హం.మామునూరు విమానాశ్రయం నిర్మాణంతో పాటు.. ఈ ప్రాంతంలో భవిష్యత్‌లో భూసేకరణ కార్యక్రమాలు కూడా వ్యాపార ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తున్నాయి.

# జగదీష్ రెడ్డి, కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన కాంగ్రెస్ నాయకులు

- రాష్టంలో అధికారం కోల్పోయినా అహంకారం తగ్గని కెసిఆర్
- ఎస్సీ, ఎస్టీ ప్రజా ప్రతినిధులంటే బిఆర్ఎస్ కు చిన్న చూపు
- గవర్నర్, స్పీకర్లను కూడా వదలని కేటీఆర్, హరీష్

**జయభేరి, గజ్వేల్, మార్చి 16 :**



రాష్ట్రంలో అధికారం కోల్పోయినా కెసిఆర్ కుటుంబానికి అహంకారం తగ్గలేదని డిసిసి అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపు మేరకు ఆదివారం గజ్వేల్ లో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి దిష్టిబొమ్మలు దగ్ధం చేసిన సందర్భంగా వారు మాట్లాడుతూ. ఎస్సీ, ఎస్టీ ప్రజా ప్రతినిధులంటే బిఆర్ఎస్ పార్టీకి చిన్నచూపు కాగా, రాజ్యాంగ బద్ధంగా నియమితులైన గవర్నర్, శాసన సభాపతిలను కూడా వారు వదలలేదని ఎద్దేవా చేశారు. అసెంబ్లీలో శాసన సభాపతి దళితుడనే చిన్న చూపుతో ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి అగౌరవ పరచగా, చివరకు గవర్నర్ ను కాంగ్రెస్ కార్యకర్త అంటూ మాట్లాడడం సిగ్గుచేటని నిలదీశారు. శాసనసభలో సంఘటనల పట్ల స్పీకర్ కు క్షమాపణ చెప్పకుండా వారు అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టి కలంకం తెచ్చినట్లు తెలిపారు.

ఆయితే జగదీష్ రెడ్డి శాసన సభ్యత్వాన్ని రద్దు చేసే వరకు ప్రజాస్వామ్య బద్ధంగా, శాంతియుత పద్ధతుల్లో నిరసన తెలపనుండగా, ఆయన వ్యవహారాన్ని వెంటనే ఎథిక్స్ కమిటీకి పంపించాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ సమావేశాలకు రాని, గజ్వేల్ ప్రజలకు 15 నెలలుగా అందుబాటులో లేని గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ రూ 58 లక్షలు జీత బత్యాల కింద కెసిఆర్ పొందినట్లు చెప్పారు. ప్రధాన ప్రతిపక్ష నేత కెసిఆర్ ప్రజా సమస్యలు చర్చించకుండా జీతభత్యాలు ఎలా పొందుతారని ఆయన నిలదీశారు. అభివృద్ధి పేరిట కెసిఆర్ చేసిన అప్పులు, వడ్డీలకే రాష్ట్ర ఆదాయం వెళ్తుండగా, మల్లన్న సాగర్ , కొండపోచమ్మ రిజర్వాయర్ నిర్మాణాల అక్రమాలపై దర్యాప్తు జరిపిస్తామని అన్నారు. కడుపు చేత పట్టుకొని వచ్చిన నిర్వాసితులను కూడా బిఆర్ఎస్ గద్దలు వదలలేదని ఆరోపించారు. రాష్ట్రంలోనే ఆదర్శ ఆర్అండ్ఆర్ కాలనీ అని హరీష్ రావు గొప్పలు చెప్పుకోగా, మరి రవాణా ఖర్చుల పేరిట రూ 50 వేలు చొప్పున ఎవరికి ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. మాజీ సీఎం కేసీఆర్, అప్పటి కలెక్టర్ వెంకట్రాంరెడ్డి, మాజీ మంత్రి హరీష్ రావు చేసిన తప్పిదాలను కాంగ్రెస్ పై నెట్టడం ఎంత మాత్రం తగదని, నిర్వాసితులను నిండా ముంచిన బిఆర్ఎస్ నేతలకు బాధిత కుటుంబాల ఉసురు తప్పక ముడుతుందని తెలిపారు. అభివృద్ధి పేదిట కెసిఆర్ 11 శాతం వడ్డీకి అప్పులు తేగా, కాంట్రాక్టర్లు, ఉద్యోగులు, రిటైర్డ్ ఎంప్లాయిస్, విద్యుత్ సరఫరా సంస్థలు తదితర వాటికి బకాయలు చెల్లించలేదని, చివరకు కమిషన్ల కోసం ట్రాక్టర్లను గ్రామ పంచాయతీలకు అంటగట్టినట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఫోన్ ట్యాపింగ్ తో పాటు అన్ని శాఖల్లోనూ అక్రమాలు చోటు చేసుకోగా, లక్షల కోట్ల ప్రజాధనాన్ని పక్కదారి పట్టించిన కేసీఆర్ కుటుంబం త్వరలోనే జైలుకెళ్లక తప్పదని స్పష్టం చేశారు. అయితే గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గజ్వేల్ నియోజకవర్గానికి కెసిఆర్ ప్రభుత్వం రూ 100 కోట్ల పంట రుణమాఫీ చేయగా, సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ రు 237 కోట్ల మాఫీ చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్ భూమిరెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అంశా రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ భాస్కర్, పిసిసి నాయకులు సాజిద్ బేగ్, పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వీలైనంత త్వరగా కాలనీవాసుల సమస్యలు పరిష్కరించండి

- కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

**జయభేరి, హయత్ నగర్ :**

హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి కాలనీ వాసుల విజ్ఞప్తి మెరకు డివిజన్ లోని షిరిడి నగర్ కాలనీలో పర్యటించి కాలనీవాసుల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు కాలనీలో సరిపడా భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ సదుపాయం, సిసి రోడ్ల సదుపాయం లేకపోవడంతో కాలనీ వాసులు అవస్థలు పడుతున్నారని తెలపడంతో సంబంధిత అధికారులతో కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ కాలనీ వాసుల సమస్యలను వివరించి వీలైనంత త్వరగా సమస్యల పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని వారు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ రాజు, సూపర్వైజర్ బాలు నాయక్, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## పిచ్చుకలు మన నిజమైన నేస్తాలు

- విశ్వాసానికి మారుపేరు శునకాలు వాటిని కాపాడు కోవడం మన అవసరం
- బి.ఎన్.రెడ్డి కార్పొరేటర్ శ్రీ మొద్దు లచ్చి రెడ్డి




**జయభేరి, ఎల్బీనగర్ :**

సచివాలయ నగర్ గణేష్ కాన్ఫరెన్స్ హాల్ లో మార్చి 20 ప్రపంచ పిచ్చుకల దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ వనస్థలిపురం, జాగృతి అభ్యుదయ సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మట్టి పిచ్చుక గూళ్ళు, నీళ్ల చిప్పలు, గింజలు, కుక్కలకు GHMC పశువుల విభాగం నీళ్ళ తొట్లు పంపిణి కార్యక్రమంలో బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. జీవ వైవిధ్య పరిరక్షణ పరిరక్షణలో భాగంగా జాగృతి అభ్యుదయ సంఘం మరియు లయన్స్ క్లబ్ వనస్థలిపురం వారు పెద్ద ఎత్తున చేపట్టిన ఈ పంపిణీ కార్యక్రమం అభినందనీయమని అన్నారు. మన ఆహార పంటలను ఆశించి వచ్చే చీడ పురుగులను తినేసి మనకు పంట దిగుబడిని పెంచి ఆహారం కొరత ఏర్పడకుండా పిచ్చుకలు ఎంతో ఉపయోగపడతాయని, వీధి కుక్కలకు సమయానికి కాసిన్ని నీళ్ళు కాస్త తిండి అందించేట్లైతే ఎంతో విశ్వాసంగా మన ఇంటి ముందుండి కాపలా కాస్తూ విశ్వాసంగా ఉంటాయని అన్నారు. సాటి మనిషినే పట్టించుకోని ఈ రోజుల్లో తన డివిజన్లో సాటి జీవులకోసం ఇంకా ఇలాంటి కార్యక్రమాలు చేసే వాళ్ళుండడం గర్వకారణం అన్నారు. జాగృతి అభ్యుదయ సంఘం ఛైర్మన్ భావన శ్రీనివాస్ సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ యాదగిరి, నిర్వాహకులు లయన్స్ క్లబ్ వనస్థలిపురం అధ్యక్షులు విట్టా దురయ్య, SJS నందకిషోర్, ఎ.మల్లికార్జున్, జాగృతి కార్యదర్శి శ్రీరంగనాథ్, వేణు మాధవ్, వై.పద్మజ, రవీందర్ రెడ్డి, నీరజ్, డాక్టర్ బొగ్గు సురేష్, విష్ణు మోహన్, సంధ్యారాణి, దారుణ్య, పైంటర్స్ యూనియన్ అధ్యక్షుడు లక్ష్మణ్, మంగపతి రావు, పర్యావరణ ప్రేమికులు, పార్టీ నాయకులు శంకరయ్య గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి, కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన డీసీసీ అధ్యక్షుడు



**జయభేరి, ములుగు/ మార్కుక్, మర్చి 16:**

మండలంలోని కాశిరెడ్డి పల్లి దామరకుంట గ్రామాలలో శనివారం సీసీ రోడ్ పనులను ప్రారంభించిన డిసిసి అధ్యక్షుడు గజ్వేల్ మాజీ ఎమ్ ఎల్ ఎ తూంకుంట నర్సారెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజల ప్రభుత్వమని ప్రజల కోసం పనిచేసే పార్టీ ఉంది అంటే అది ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు అందులో భాగంగానే దామరకుంట గ్రామానికి 5 లక్షల నిధులతో సిసి రోడ్డు", కాశిరెడ్డి పల్లి గ్రామానికి 5 లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించామన్నారు ఈ కార్యక్రమంలో మర్కుక్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కనకయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు రాకమ్ యాదగిరి మండల కాంగ్రెస్ నాయకుల సుగుణాకర్ రెడ్డి రెండు గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింలు, సిగం వెంకటేశం నారాయణ రెడ్డి బాబీ కిష్టయ్య ప్రభాకర్ సత్యనారాయణ బీర్బల్ సింగ్ జిత్తు జైపాల్ రెడ్డి, దామరకుంట,కర్కపట్ల, కాశిరెడ్డి పల్లి వర్ధరాజపూర్ వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే నెల 15న అమరావతికి ప్రధాని మోదీ

**జయభేరి, విజయవాడ:**

ప్రధాని నరేంద్ర మోదీ అమరావతి పర్యటన ఖరారైంది. రాజధాని పున:ప్రారంభ పనులకు ఏప్రిల్ 15న ఆయన హాజరుకానున్నారు. రూ. లక్ష కోట్ల అభివృద్ధి పనులకు మోదీ శ్రీకారం చుట్టేలా అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. పెద్ద ఎత్తున రాజధాని పనులు ప్రారంభించి మూడేళ్లలో ముగించాలనే లక్ష్యంతో ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.

## సీసీ రోడ్డు నిర్మాణ పనుల శంఖుస్థాపన

- దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**జయభేరి, కొండమల్లేపల్లి :**



కొండమల్లేపల్లి మండల కేంద్రంలో వివిధ కాలనిలో 90 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను శంకుస్థాపన చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ని శాలువాతో సత్కరించారు. అనంతరం కొండమల్లేపల్లి మండల పరిధిలోని జానిగాని తండా గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయితీ కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో గ్రామాలకు మహర్దశ వచ్చిందన్నారు. రాష్ట్రంలో గత పాలకుల చేతుల్లో నిరాదరణకు, నిర్లక్ష్యానికి గురైన అనేక గ్రామాలు కాంగ్రెస్ పాలనలో క్రమక్రమంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచిగా మారిందన్నారు. గ్రామాభివృద్ధి కోసం ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను గ్రామ ప్రజలందరికీ చేరే విధంగా కృషి చేస్తామన్నారు.



అనంతరం కొండమల్లేపల్లి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీరామ ట్రేడర్స్ (పెయింట్స్ & హార్డ్ వేర్) షాప్ ను ప్రారంభించి, షాప్ యజమానికి శుభాకాంక్షలు తెలిపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, PACS చైర్మన్ డాక్టర్ వేణుదర్ రెడ్డి, DE జీవన్, AE, మాజీ జడ్పీటీసీ సలహాదారుడు యుగంధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి, మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ నీలం శ్రీనివాస్ యాదవ్, వైస్ ఎంపీపీ వేంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్, యువ నాయకులు, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏడు వారాల బకాయిలు వెంటనే చెల్లించాలి



- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి డిమాండ్

**జయభేరి, పరవాడ:**

గ్రామీణ ఉపాధి హామీ కార్మికులకు బకాయి పడ్డ ఏడు వారాలు వేతనాలు వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. పరవాడ మండలం లోని పెద్ద ముసిడివాడ పంచాయతీ గండివానిపాలెం గ్రామంలో ఉపాధి హామీ కార్మికులకు బకాయి వేతనాలు చెల్లించాలని కార్మికులునినాదాలు చేశారు.

అనంతరం గని శెట్టి మాట్లాడుతూ, ఏడు వారాలు నుండి బిల్లులు చెల్లించక పోవడంతో కూలీలు పస్తులు పడుకుంటున్నారని తెలిపారు. పని చేసిన ఉపాధి కూలీలుకు పేస్లిప్పులు కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు.చేసిన పనులకు బిల్లులు చెల్లించక పోవడంతో కూలీల తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం తక్షణమే సమస్య పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం కూలిలకు సకాలంలో బిల్లులు చెల్లించడం లెదన్నారు గత మూడు సంవత్సరాలుగా బడ్జెట్లో నిదులకు కోత విదించి మేటిరియల్ చార్జీలు పెంచేసారని తెలిపారు దింతో ముందుగా కాంట్రాక్టర్లుకు బిల్లులు ముందు చెల్లించి కూలీలను తర్వాత చెల్లిస్తున్నారని తెలిపారు. గతంలో 20 %శాతం సమ్మర్ ఎలవెన్సులు ఇచ్చే వారని ఇప్పుడు పూర్తిగా కోత పెట్టారని తెలిపారు, మేడికల్ కిట్టులు తట్టా గునపాపం టెంట్లు వంటి వాటికి కోత పెట్టారని తెలిపారు వెంటనే ఈసంవత్సరం సమ్మర్ ఎలవెన్సు 30 %శాతం ఇవ్వాలని మేడికల్ కిట్టులు టెంట్లు తట్టా గునపాపం పారకు మంచి నీళ్ళుకు డబ్బులు ఇవ్వాలని ప్రతి కుటుంబానికి 200 రోజులు పని 600/ కూలీ ఇవ్వాలని ట్రావిలింగ్ ఎలవెన్సు ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కార్మికులు G. అప్పారావు, N. నాగ లక్ష్మి, పి నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ఎంపిక ఆలస్యం

**జయభేరి, హైదరాబాద్, మార్చి 16:**

బీజేపీ తెలంగాణ అధ్యక్షుని నియామకం మరింత ఆలస్యమయ్యే లా ఉంది. ముందుగా పార్టీ నేతలు పేర్కొన్న ప్రకారం ఈనెల రెండో వారంలోపు నియామకం చేపట్టాల్సి ఉంది. అయితే ఎవరిని నియమించాలనే అంశం అధిష్ఠానానికి తలనొప్పి వ్యవహారంగా మారిందని తెలుస్తోంది.గతంలో ఎప్పుడు లేనంత పోటీ నెలకొన్న నేపథ్యంలో అధ్యక్ష పదవికి పైరవీలు, ప్రయత్నాలు భారీగా పెరిగాయ ని తెలుస్తోంది. అందుకే ఎవరిని అధ్యక్షున్ని చేయాలనే అంశంపై పార్టీ పెద్ద లు సమాలోచనలు చేస్తున్నారని పార్టీ శ్రేణులు అంటున్నాయి. ఈ నెలాఖరులోపు కొత్త అధ్యక్షుడిని నియమిస్తా రని ప్రచారం కొనసాగుతోంది.ప్రస్తుతం తెలంగాణలో బీసీవాదంపైనే ప్రధానంగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో అధ్యక్ష ఎన్నికపై పార్టీపెద్దలు ఆలోచనలో పడ్డారని అంటున్నారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల్లో 8 సీట్లతో పెద్దగా సత్తా చాటలేకపోయిన బీజేపీ, పార్లమెంట్ ఎన్నికల్లో మాత్రం ఏకంగా 8 సీట్లు గెలుచుకొని ప్రధాన ప్రత్యర్థిగా కాంగ్రెస్‌కు సవాల్ విసిరింది.తాజాగా జరిగిన 3 ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ సిట్టింగ్ ఎమ్మెల్సీని కూడా కోల్పోగా, బీజేపీ ఏకంగా రెండు సీట్లు సాధించి సత్తా చాటింది. ఇక బీఆర్ఎస్ కనీసం పోటీ కూడా చేయలేకపోయింది. గెలుపు గుర్రం లాంటి పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడి సీటు అంటే ఎంత పోటీ ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. ఈ నేపథ్యంలోనే ఈ పీఠంపై కన్నేసిన నేతలు.. ఢిల్లీలోని పెద్దల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. దీనికి తోడు కీలకమైన రాష్ట్రంలో ఎవరికి అధ్యక్ష బాధ్యతలు అప్పగిస్తే బాగుంటుదనే విషయంలో పార్టీ అధిష్ఠానం సైతం రొటీన్‌గా కొందరిపైనే ఆధారపడకుండా వివిధ మార్గాల ద్వారా నివేదికలు తెప్పించుకొని అధ్యయనం చేస్తున్నట్టు తెలుస్తోంది. అందుకే బీజేపీ తెలంగాణ అధ్యక్షుడి ఎంపిక ఆలస్యమవుతోందని అంటున్నారు.




## తల బస్ టైర్ కింద పడి అక్కడికక్కడే..

**జయభేరి, మేడిపల్లి :**

ఆర్టిసి బస్ డ్రైవరు ఎదురుగ వచ్చి కొట్టడంతో వెనుక కూర్చున్న గోపి కొడుకు తల బస్ టైర్ కింద పడగా అక్షిత్ అక్కడికక్కడే మరణించాడు. ఆదివారం పర్రై గోపి (37), నివాసం కాంతి దీప కాలనీ, కచవని సింగారం తెలియ జేయునధి ఏమనగా తన పెద్ధ కొడుకు పర్రై అక్షిత్ (13), ఆదివారం మద్యాహ్నం 03:30 గంటల సమయంలో గోపి అన్న కొడుకు అభిలాష, అక్షిత్ ఇద్ధరు కలిసి గోపి అన్న స్కూటీ No. TS08JZ 4312 పై కచవని సింగారం నుండి పీరజడిగూడ వైపు వెల్లుతుండగా దారిలో కాంతి దీపా కాలనీ దగ్గరలో పోచమ్మ గుడి వద్ధకు రాగానే పీరజడిగూడ నుండి కచవని సింగారం వైపు వెళ్తున్న ఆర్టిసి బస్ No TS08Z 0034 డ్రైవరు ఎదురుగ వచ్చి కొట్టడంతో వెనుక కూర్చున్న గోపి కొడుకు తల బస్ టైర్ కింద పడగా అక్షిత్ అక్కడికక్కడే మరణించాడు. ఈ విషయాన్ని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు మేడిపల్లి పోలీసులు.

## వాటర్ సంపు క్లీన్ చేస్తుండగా వూపిరి ఆడక



**జయభేరి, మేడిపల్లి :**

వాటర్ సంపు క్లీన్ చేయడానికి గణేష్ ను అడుగగా వెంటనే గణేష్ సంపులోనికి దిగి దానిని క్లీన్ చేస్తుండగా వూపిరి ఆడక చనిపోవడం జరిగింది. పల్లి శ్యామల, R/o మల్లికార్జున నగర్, పీర్జాదిగూడ తన కొడుకు పల్లి గణేష్ (19) ఆదివారం ఉదయం 11:00 గంటల సమయంలో తన ఇంటి ఓనర్ శ్రీహరి వాటర్ సంపు క్లీన్ చేయడానికి గణేష్ ను అడుగగా వెంటనే గణేష్ సంపులోనికి దిగి దానిని క్లీన్ చేస్తుండగా వూపిరి ఆడక చనిపోవడం జరిగింది. ఈ విషయాన్ని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు మేడిపల్లి పోలీసులు.

## గుర్తు తెలియని వ్యక్తి




**జయభేరి, మేడిపల్లి :**

మేడిపల్లి పోలీస్ వారు గుర్తు తెలియని వ్యక్తి మరణించి వున్నడని తెలియజేశారు. శనివారం అందజ 23:40 గంటల సమయంలో 100 dial కాల్ ద్వారా అందిన సమాచారం మేరకు మేడిపల్లి, నారపల్లి లోని లక్ష్మీ నగర్ కాలనీకి వెళ్ళగా అక్కడ ఒక గుర్తు తెలియని వ్యక్తి అందజ 4045 సంవత్సరాలు వయస్సు గల వ్యక్తి రోడ్డు పక్కన పడి వున్నాడు. మేడిపల్లి పోలీస్ వారు వెంటనే 108 ఆంబ్యులెన్స్ ను పిలిపించగ వారు వచ్చి ఆ గుర్తు తెలియని వ్యక్తి అప్పటికే మరణించి వున్నడని తెలియజేశారు. వెంటనే మేడిపల్లి పోలీస్ వారు మృతదేహాన్ని గాంధీకి పంపినారు. ఈ విషయాన్ని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు మేడిపల్లి పోలీసులు.


ప్రజల జయభేరి సినిమా
05
17-03-2025
సోమవారం
jayabheridaily.com




## ‘పుష్ప 3’ వచ్చేది అప్పుడే.. క్లారిటీ ఇచ్చిన మైత్రీ మూవీ మేకర్స్

అగ్ర కథానాయకుడు అల్లు అర్జున్ ప్రధాన పాత్రలో నటించిన బ్లాక్ బస్టర్ చిత్రం ‘పుష్ప 2 ది రూల్’. సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాలో రష్మిక కథానాయికగా నటించింది. గతేడాది డిసెంబర్ 05న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించిన విషయం తెలిసిందే. దాదాపు రూ.1800 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టి ప్రభాస్ బాహుబలి 2 పేరు మీద ఉన్న అత్యధిక వసుళ్ల రికార్డును అధిగమించింది. అయితే ఈ సినిమా చివరిలో పార్ట్ 3 ఉండబోతుందంటూ చిత్రబృందం హింట్ ఇచ్చి వదిలేసింది. పుష్ప 3 ది ర్యాంపేజ్ అంటూ 3వ భాగం రాబోతుండగా.. అసలు ఈ ప్రాజెక్ట్ ఉంటుందా అనే డౌట్ అటు అల్లు అర్జున్ ఫ్యాన్స్‌తో పాటు మూవీ లవర్స్‌కు కూడా కలిగింది. అయితే 3వ భాగం ఉందని తాజాగా తెలిపాడు ఈ చిత్ర నిర్మాత మైత్రీ మూవీ మేకర్స్ అధినేత రవిశంకర్. ఆయన నిర్మాణంలో వస్తున్న తాజా చిత్రం రాబిన్‌హుడ్. ఈ సినిమాకు వెంకీ కుడుముల దర్శకత్వం వహిస్తుండగా.. నితిన్ కథానాయకుడిగా నటిస్తున్నాడు. ఈ చిత్రం మార్చి 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా చిత్రయూనిట్ విజయవాడలోని దుర్గమ్మను దర్శించుకుంది. అనంతరం చిత్రనిర్మాత ప్రెస్‌మీట్‌తో మాట్లాడుతూ.. రిపోర్టర్స్ పుష్ప 3 ప్రస్తావన తీసుకురాగా.. పుష్ప 3పై రవిశంకర్ స్పందిస్తూ.. పుష్ప 3 ర్యాంపేజ్ ఉందని.. వచ్చే ఏడాది షూటింగ్ ప్రారంభించి.. 2028లో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు రవిశంకర్ వెల్లడించాడు.

## రొమాంటిక్ అబ్బాయి.. లవ్లీ అమ్మాయి



ప్రదీప్ మాచిరాజు, దీపికా పిల్లి జంటగా నటిస్తున్న లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటైర్టైనర్ ‘అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి’. నితిన్, భరత్ కలిసి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. మాంక్స్ అండ్ మంకీస్ పతాకంపై రూపొందుతోన్న ఈ చిత్రాన్ని ఏప్రిల్ 11న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్టు మేకర్స్ ఆదివారం ప్రకటించారు. ఈ సందర్భంగా రిలీజ్ డేట్ పోస్టర్‌ని కూడా విడుదల చేశారు. ప్రదీప్, దీపికా జంటను ఓ రౌడీ గ్యాంగ్ వెంబడించడం ఈ పోస్టర్‌లో చూడొచ్చు. వెన్నెల కిశోర్, సత్య, గెటప్‌శ్రీను, మురళీధర్‌గౌడ్, జి.ఎం.సుందర్, జాన్ విజయ్, రోహిణి, ఝాన్సీ తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: ఎంఎన్ బాలరెడ్డి, సంగీతం: రధన్.




## మాజీ సీఎం మనవడితో పెళ్లి క్యాన్సిల్..

పై ఫొటోలో బొద్దుగా ఉన్న పాపను గుర్తు పట్టారా? ఇప్పుడు ఈ అమ్మాయి టాలీవుడ్ లో క్రేజీ హీరోయిన్. పంజాబ్‌లోనే పుట్టి పెరిగింది. మోడలింగ్ రంగంలో కెరీర్ ప్రారంభించింది. పలు యాడ్లలోనూ నటించి బాగా ఫేమస్ అయ్యింది. ఇదే క్రమంలో 2016లో ఒక తెలుగు సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది. అది కూడా ఓ క్రేజీ హీరోతో. మొదటి సినిమాతోనే సూపర్ డూపర్ హిట్ కొట్టింది. అందం, అభినయం పరంగానూ మంచి పేరు తెచ్చుకుంది. మొదటి సినిమాలో ఈ ముద్దుగుమ్మను చూసిన చాలా మంది తెలుగు సినిమా ఇండస్ట్రీకి మరో కాజల్ అగర్వాల్ దొరికేసింది అనుకున్నారు. అందుకు తగ్గట్టుగానే వరుసగా సినిమా అవకాశాలు వచ్చాయి ఈ అందాల తారకు. నాని, శర్వానంద్, వరుణ్ తేజ్, రవితేజ, వెంకటేష్, సాయి ధరమ్ తేజ్, విజయ్ దేవరకొండ, సందీప్ కిషన్, నాగ శౌర్య తదితర క్రేజీ హీరోలతో సినిమాలు చేసింది. సూపర్ హిట్ సినిమాలు కూడా ఖాతాలో పడ్డాయి. ఇంకా అంతా బాగుంటుందనుకున్న తరుణంలో ఈ ముద్దుగుమ్మ ఒక సంచలన నిర్ణయం తీసుకుంది. హరియాణాకు చెందిన ఓ ప్రముఖ రాజకీయ నాయకుడితో ప్రేమలో పడింది. ఇరు పెద్దల అంగీకారంతో నిశ్చితార్థం చేసుకుంది. పెళ్లి ముహూర్తం కూడా ఫిక్స్ చేసుకున్నారు. అయితే ఏమైందో తెలియదు కానీ ఉన్నట్లుండి ఇద్దరూ బ్రేకప్ చెప్పుకున్నారు. పెళ్లి కూడా క్యాన్సిల్ అయిపోయింది. అప్పటివరకు క్రేజీ హీరోయిన్ గా వెలుగొందిన ఈ అందాల తారకు ఒక్కసారిగా సినిమా ఛాన్సులు తగ్గిపోయాయి . మరి ఈ క్యూటీ ఎవరో గుర్తు పట్టారా? మీకో క్లూ కూడా. తెలుగులో ఆమెను చాలా మంది ఒక ముద్దు పేరుతో పిలుస్తారు. తన ఒరిజనల్ నేమ్ కంటే హనీ అని క్యూట్ గా పిలుస్తారు. యస్.. ఆమె మరెవరో కాదు ఎఫ్ 2 ఫేమ్ మెహ్రీన్ పిర్జాదా.



## లా స్టూడెంట్‌పై ఆగ్రహం వ్యక్తం చేసిన దేవర బ్యూటీ

గుజరాత్ వడోదరలో ఇటీవల రోడ్డు ప్రమాదం జరిగింది. కరేలిబాగ్ ప్రాంతంలో వేగంగా వచ్చిన కారు ఐదుగురిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఓ మహిళ ప్రాణాలు కోల్పోగా.. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. లా స్టూడెంట్ రక్షిత్ చౌరాసియా (20) అనే నిందితుడు గంటకు 120 కిలోమీటర్ల వేగంతో కారును నడుపుతూ వచ్చి.. నియంత్రణ కోల్పోయి పాదచారులను ఢీ కొట్టినట్లుగా ప్రత్యక్ష సాక్షులు ఆరోపించారు. ఈ ఘటనపై బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ ఘటనపై తీవ్రంగా స్పందించారు. సోషల్ మీడియాలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఘటన చాలా భయానకంగా ఉందని.. ఎవరైనా ఇలా ఎలా ప్రవర్తిస్తారంటూ మండిపడింది. ప్రమాదం బాధ కలిగించిందని.. సదరు వ్యక్తి తాగి ఉన్నా లేకపోయినా.. సహించలేమని స్పష్టం చేసింది. జాన్వీ వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. జాన్వీ వ్యాఖ్యలతో పలువురు ఏకీభవించారు. ఈ ఘటనపై లా స్టూడెంట్ రక్షిత్ చౌదరి స్పందించాడు. రోడ్డు ప్రమాదం జరిగిన సమయంలో తాను మద్యం మత్తులో లేనని తెలిపాడు. గురువారం రాత్రి తాను నడుపుతున్న కారు ఆ స్కూటీ కంటే ముందుగా వెళ్తుందని.. తాను రైట్ సైడ్ తీసుకున్నానని.. అక్కడ రోడ్డుపై పెద్ద గుంత ఉందని.. కారు అదుపుతప్పి, పక్కనే ఉన్న స్కూటీని ఢీకొట్టిందని చెప్పారు. ఆ తర్వాత కార్ ఎయిర్ బ్యాగ్ ఓపెన్ అయ్యిందని.. తర్వాత ఏం జరిగిందని తనకు తెలియని.. ఘటన జరిగిన సమయంలో 50 కిలోమీటర్ల స్పీడ్‌లోనే వెళ్తుందని చెప్పారు. తాను మద్యం తాగలేదని.. హోలికా దహనం కార్యక్రమానికి వెళ్లివస్తుండగా ప్రమాదం జరిగిందని చెప్పుకొచ్చారు. ప్రమాదంలో రక్షిత్‌ను పోలీసులు అరెస్టు చేశారు. తాగి ఉన్నాడో.. లేదో తేల్చేందుకు వైద్య పరీక్షలు చేయించనున్నారు.




## ప్రభాస్ అభిమానులకి శుభవార్త.. కల్కి 2 గురించి క్రేజీ అప్‌డేట్

ప్రస్తుతం ప్రభాస్ లైనప్ చాలా పెద్దగానే ఉంది. ఆయన నటించాల్సిన సినిమాలలో కల్కి 2 కూడా ఉంది. ‘కల్కి 2898 AD’ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ గా నిలవడంతో ఇప్పుడు ఈ మూవీ సీక్వెల్ కూడా ప్లాన్ చేస్తున్నారు నాగ్ అశ్విన్. ప్రస్తుతం స్క్రిప్ట్ పనులలో ఆయన బిజీగా ఉండగా, ‘కల్కి 2898 AD’ చిత్రానికి సీక్వెల్ షూటింగ్ మే మధ్యలో ప్రారంభించనున్నట్టు ఓ టాక్ నడుస్తుంది. రీసెంట్‌గా అమితాబ్ బచ్చన్ కూడా ‘కౌన్ బనేగా కరోడ్‌పతి’ పూర్తి చేసిన తర్వాత, కల్కి 2 షూటింగ్ లో పాల్గొంటానని తెలియజేశారు. అయితే ఈ క్రేజీ సీక్వెల్ షూటింగ్ మే నెలలో మొదలై జూన్ 15 వరకు ఒక షెడ్యూల్ జరుపుకోనుందని సమాచారం.

‘కల్కి 2898 ఏడీ’లో కీలక పాత్ర పోషించిన దీపికా పదుకొణె.. పార్ట్ 2లోనూ కొన్ని సన్నివేశాల్లో అమ్మగా కనిపించి అలరించనుంది. ఇక ఆ మధ్య చిత్ర నిర్మాతలు స్వప్న ప్రియాంక మాట్లాడుతూ.. ‘కల్కి 2898 ఏడీ’తో పాటే సీక్వెల్‌కు సంబంధించిన కొంత షూట్‌ని పూర్తి చేశాం. పార్ట్2కి సంబంధించి 35 శాతం షూటింగ్ జరిగింది అని అన్నారు. అంటే మిగతా పార్ట్ ఈ ఏడాది పూర్తి చేసే అవకాశం ఉంది. కాగా కల్కి సినిమాలో సుమతి (దీపికా పదుకొనే) ని అపహరిస్తారు. దీంతో ఆమెను కాపాడటానికి అశ్వత్థామ భైరవ/కర్ణ (ప్రభాస్) బరిలోకి దిగుతారు. ఇప్పుడీ సీక్వెన్స్ ఎలా ఉంటుందో అని అందరిలో అనేక ఆలోచనలు వస్తున్నాయి.

కమాండర్ యాస్కిన్ పాత్ర పోషించిన కమల్ హాసన్ సెకండ్ పార్ట్‌లో ప్రేక్షకులకి మరింత ఎంటర్‌టైన్ అందించడం ఖాయం అంటున్నారు. ఈ సినిమాలో బాలీవుడ్ బిగ్ బీ అమితాబ్ బచ్చన్ ‘అశ్వత్థామ’ పాత్రను పోషించగా, సీక్వెల్ లోనూ ఆయన పాత్ర మరింత పవర్ ఫుల్ గా ఉండనుందని తెలుస్తోంది. వైజయంతీ మూవీస్ బ్యానర్ పై తెరకెక్కిన కల్కి సినిమాలో దిశా పటానీ, రాజేంద్ర ప్రసాద్, శోభన, బ్రహ్మానందం, పశుపతి, అన్నా బెన్, కావ్యా రామ చంద్రన్ తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. ఈ మూవీకి సంబంధించిన అఫీషియల్ అప్‌డేట్స్ కోసం ఫ్యాన్స్ ఈగర్‌గా వెయిట్ చేస్తున్నారు.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com